www.aksharamtelugudaily.com
సుఫల
అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
మంగళవారం 18, జూన్ 2024 పేజీలు : 5

# వలస కూలీల భద్రత యజమానులదే..



- రైస్ మిల్స్, ఇటుక బట్టీల యాజమాన్యంతో సమావేశం
- ఏ.సీ.పీ. గజ్జి కృష్ణ

**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని 110 రైస్ మిల్స్, 23 ఇటుక బట్టిల అసోసియేషన్ సభ్యుల తో సోమవారం ఏ.సీ.పీ. గజ్జి కృష్ణ సమావేశం ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు మిగతా2 లో..

# చినుకు పడితే చిత్తడే..

- రోడ్లపైనే వర్షపు నీరు
- దోమలకు నిలయం
- వెదజల్లుతున్న దుర్గంధం
- పట్టించుకోని పంచాయతీ అధికారులు.

2లో



**ములుగు/నూగూరు వెంకటాపురం/అక్షరం న్యూస్:** మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కూడలి నుండి అంబేద్కర్ కూడలి వరకు గల బడా బాబులు, బడా వ్యాపారస్తులు ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేసారు.నేను బాగుంటే చాలనే వారి స్వార్థపు బుద్ధి ప్రజలకు శాపంగా మారింది. పంచాయతీ అధికారులు సైతం తమ వృత్తి ధర్మాన్ని మరిచి పోయారు. తమ పని కాదన్నట్లు వ్యవహరిస్తున్నారు.మండల కేంద్రంలో రహదా రికి ఇరువైపులా మురుగునీటి కాలువలు ఉన్న ప్పటికీ నిష్ప్రయోజనంగా మారాయి.బడా బాబులు,బడా వ్యాపారస్తులు కాలువలను ఆక్ర మించి అక్రమ కట్టడాలను నిర్మించి కాలువల గుండా ప్రవహించవలసిన వర్షపు నీటికీ అడ్డు కట్ట వేస్తున్న పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు.పంచాయతీ అధికారుల ఉదాసీన వైఖరితో బడా బాబులు,వ్యాపారస్తులు, గృహ సముదాయాల ముందు,దుకాణ సముదాయాల ముందు,రోడ్డు కంటే ఎత్తుగా మట్టి పోసి వర్షపు నీటి ప్రవాహానికి అడ్డుకట్టలు వేశారు.వ్యాపా రాలను కొనసా గిస్తున్నారు.కాసులు గడిస్తూ సుఖంగా జీవిస్తున్నారు.కొద్దిపాటి వానకే మండల కేంద్రంలోని ప్రధాన రహదారి జల మయం అవుతుంది.చినుకు పడితే చాలు చిత్తడిగా మారుతుంది.వర్షపు నీరు నిలిచి కాలువను తలపిస్తుంది.కాలువలు మూసివేయడంతో వర్షపు నీరు ఎటు వెళ్లలేక నీటి ప్రవాహానికి ఆటంకంగా మారి రోడ్లపైనే నిలు స్తుంది.నీటి ప్రవాహానికి అడ్డంకులతో రోడ్డుపై నిలిచిన నీరు నీటి గుంటలుగా మారు తున్నాయి.వర్షాలు పడినప్పుడల్లా రోడ్డుపై నడవలేని స్థితి ఉంది.రోడ్డుకి ఇరు వైపులా ఆనుకుని చిరు వ్యాపారస్తులు సైతం బడా బాబులు,బడా వ్యాపారస్తుల వైఖరినే కొన సాగిస్తున్నారు.రహదారిని ఆనుకొని కాలువలపై అక్రమ కట్టడాలు వ్యాపారాలు కొనసాగు తుండ డంతో రోడ్లు ఇరుకుగా మారి ఇబ్బందులు తలె త్తుతున్నాయి.వర్షం కురిసిన సమయంలో రోడ్ల పైన నిలిచిన నీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వర్షపు నీరు రహదారిపైనే నిలు స్తుండడంతో పాద చారులకు,వాహన దారుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.

### జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చింది కాంగ్రెస్సే..

# ఇచ్చేదీ కాంగ్రెస్సే

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** రాష్ట్రంలోని జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందనీ, రాబోవు రోజుల్లోనూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంతో పాటు ఇండ్ల స్థలాలు ఇచ్చేది కూడా మా ప్రభుత్వమేనని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. దశాబ్దకాలంగా పెండిరగ్‌లో ఉన్న ఇండ్ల స్థలాలు, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ సీఎంను కలిసి పలు సమస్యలపై వినతపత్రం సమర్పించారు. జర్నలిస్టుల మిగతా2 లో..



2లో

## ఒలింపిక్ డే రన్‌లో పాల్గొని

# క్రీడా స్ఫూర్తిని చాటాలి

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (అక్షరంన్యూస్):** ఈ నెల 23 వ తేదీ అంతర్ జాతీయ ఒలింపిక్ డే సందర్భాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా లో ఈ నెల 20 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు జరిగే ఒలింపిక్ డే రన్ టి షర్ట్ లను ఎమ్మెల్యే శ్రీ కూనంనేని సాంబశివ రావు తన క్యాంపు ఆఫీస్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ యువత క్రిడలవైపు తమ దృష్టి ఉంచాలని ,ఒలింపిక్స్ లో మన దేశానికి ప్రతినిత్యం వహించి మెడల్ సాధించటానికి నిరంతరమూ క్రీడల వైపు కృషి చేయలని ,ఒలింపిక్స్ క్రీడల లో మిగతా2 లో..

## డ్వాక్రా మహిళలకు

# గుడ్ న్యూస్

- బ్యాంక్ రుణం పొంది మృతి చెందితే డబ్బులు మాఫీ...
- ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి

**మెదక్ బ్యూరో,(అక్షరం న్యూస్):** ఇప్పటికే స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు లోన్ తీసుకొని, ఆర్థికపరమైన సమస్యల నుంచి బయటపడుతున్న విషయం తెలిసిందే.అయితే వారికి మరింత చేయుతను, సపోర్టు అందివ్వడానికి రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ రాష్ట్రంలోని మహిళలకు గుడ్ న్యూస్ అందిస్తోంది. డ్వాక్రా గ్రూప్‌లో సభ్యురాలిగా ఉన్న మహిళ ఏదైనా కారణంతో మరణిస్తే వారి పేరు మీద ఉన్న మొత్తం మాఫీ అయ్యేలా వారి పేరిట బీమా చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ప్రక్రియ కూడా మొదలైనట్లు సమాచారం. అంటే ఆ మహిళ కుటుంబంపై ఎలాంటి భారం పడకుండా ఆ మొత్తం లోన్ అమౌంట్‌ను ప్రభుత్వమే చెల్లిస్తుంది. డ్వాక్రా రుణాలు మాత్రమే కాకుండా, స్త్రీ నిధి ద్వారా లోన్ తీసుకున్నా, ఈ బీమా వర్తించనున్నదంట. ఇక లోన్ తీసుకున్న మహిళ ఏ కారణంతోనైనా చనిపోతే వారికి తీసుకున్న లోన్ రూ.2 లక్షల వరకు మాఫీ అవుతుంది. అలాగే, ప్రమాదవశాత్తు మహిళా గ్రూప్ సభ్యురాలు చనిపోతే యాక్సిడెంటల్ బీమా కింద రూ.10 లక్షల వరకు మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తుంది. అయితే ఒక వేళ మహిళ గ్రూప్‌గా లోన్ తీసుకుంటే మాత్రం ఆ మొత్తం డబ్బులను ఆమె కుటుంబమే చెల్లించాలి. దానికి బీమా వర్తించదు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చింది కాంగ్రెస్సే.. ఇచ్చేదీ కాంగ్రెస్సే

(మొదటి పేజీ తరువాయి)

సమస్యల సమస్యలను పరిష్కరించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందనీ, ప్రస్తుతం ఉన్న ప్రజాప్రభుత్వం ప్రజాపాలన అని రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందు వరుసలో ఉండాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి సంక్షేమంలో ముందడుగు వేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో ఖమ్మంతో పాటు పలు జిల్లాల్లో గత ప్రభుత్వం కేవలం మాటలు చెప్పి జర్నలిస్టులను మోసం చేసిందని భట్టి విక్రమార్క విమర్శించారు. మాది మాటల ప్రభుత్వం కాదనీ, జర్నలిస్టులకు అండగా నిలుస్తామని అన్నారు.

**డిమాండ్లపై వినతి పత్రం అందజేత..**

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను అనేక సంవత్సరాల నుండి చేసిన పోరాటాల ఫలితంగా గత ముగ్గురు ముఖ్యమంత్రుల సాక్షిగా నాటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లా జర్నలిస్టులకి వెంటనే ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ఆదేశాలు ఇప్పటం జరిగిందని వినతిపత్రం పేర్కొన్నారు. ఈ మేరకు 26.05. 2023న జి.ఓ నెం. 147 ప్రకారం 23 ఏకరాల రెండు కుంటల భూమి. జర్నలిస్టులకు కేటాయిస్తూ జి.ఓ జారీ చేశారు. ఇందులో 8 ఎకరాల రెండు కుంటల భూమికి అధిక రేట్లు ఉన్నందున ప్రత్యామ్నాయ భూమిని కేటాయించాలి. జర్నలిస్టులందరికి 23 ఏకరాల ఇండ్ల స్థలాలుగా ఎకరాల భూమి ఇండ్ల స్థలాలుగా పంపిణీ చేయాలి. 14 ఏకరాలు మాత్రమే కేటాయిస్తాము. మిగిలిన భూమిని తరువాత ఇస్తాం అని జర్నలిస్టులను మోసగించే పనిని అధికారులు చేస్తున్నారు. ఈ విధానాన్ని విరమించు కోవాలని అధికారులని వినతిపత్రంలో పేర్కొన్నారు. 2024 వరకు ఉన్న అర్హులు అయిన జర్నిలిస్టులు అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలాని కోరుతున్నాము. అక్రిడిటేషన్ గడువు ఈ నెల చివరితో ముగుస్తున్నందున, కార్డులను రెన్యువల్ చేయాలని కోరుతున్నాము. లేదా కోత్త కార్డులు ఇవ్వాలి. జర్నిలిస్టుల బస్ పాసులను రెనువల్ చేయాలి. హెల్త్ కార్డులను పునరిద్ధరించాలనీ, రైల్వే పాసులు పునరుద్ధరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డు ఉన్న ప్రతీ జర్నలిస్టుకు రాష్ట్ర వ్యాప్తంగా బస్ పాస్లో 1/3 రాయితిని వర్తివంచేయాలని కోరారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, డిప్యూటీ సెక్రెటరీ మందటి వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి విజేత, వనం నాగయ్య, మందుల ఉపేందర్, ప్రెస్క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్, టెంజూ పట్టణ అధ్యక్షులు యలమందల జగదీష్, జిల్లా నాయకులు కొరకొప్పుల రాంబాబు, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కి గోపి, టీఎస్ చక్రవర్తి, వెంకటకృష్ణ, తోట గణేష్, సంతోష్, పిన్ని సత్యనారాయణ, ఈశ్వరి, వెంకటరెడ్డి, ఉత్కంఠం శ్రీనివాస్, పానకాల రావు తదితరులు పాల్గొన్నారు.

# వలస కూలీల భద్రత యజమానులదే..

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాలు జారీ చేశారు. సమావేశం లో ఏ.సీ.పీ మాట్లాడుతూ,పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చే,కూలీల భద్రత రైస్ మిల్స్, ఇటుక బట్టి యజమానులదేనని అన్నారు. ప్రతి రైస్ మిల్లు , ఇటుక బట్టీల ప్రాంతాల్లో సీ.సీ.కెమెరాలు ఏర్పాటు చేయాలని వాటిని నిరంతరం పర్యవేక్షిస్తుండాలని సూచించారు.వలస కూలీల వివరాలు నమోదు చేసి రిజిస్టార్ మైంటైన్ చేయాలని ఆదేశించారు.మగ కూలీలు, ఆడ కూలీలకు వేరువేరుగా నివాస ప్రాంతాలను ఏర్పాటు చేయాలని, కుటుంబ సభ్యులతో ఉండే కూలీల కి వేరుగా నివాస ప్రాంతాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కూలీల గత చరిత్ర జీవన విధానాన్ని గమనించాలని,డ్రగ్స్, మధ్యం అలవాటున్న కూలీలను పనిలో పెట్టుకోవద్దని సూచించారు. మిల్స్, బట్టిల లో కూలీల చేత వెట్టిచాకిరి చేయించ వద్దని, కార్మిక చట్టాలు కచ్చితంగా పాటించాలన్నారు.

వలస కార్మికుల కనీస అవసరాలు, త్రాగునీరు, సరైన వసతి, ఆసుపత్రిలను ఏర్పాటు చేయడం తో పాటు నివాస యోగ్యమైన గదులు సమకూర్చాలని సూచించారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రవణ్ కుమార్, రైస్ మిల్, ఇటుక బట్టీల యజమానులు, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# టియూడబ్ల్యుజె రాష్ట్ర మహాసభలకు ఖమ్మం ముస్తాబు..

**- ఘనంగా ఏర్పాట్లు చేసిన ఆహ్వాన కమిటీ..**
**- ఖమ్మం నగరంలో పలు కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు..**
**- మహాసభలకు హాజరు కానున్న 300 మంది ప్రతినిధులు.**







**ఖమ్మం /తల్లాడ జూన్ 17 (అక్షరంన్యూస్):** టియూడబ్ల్యూజె(ఐజెయు) 3వ రాష్ట్ర మహాసభలకు ఖమ్మం నగరం ముస్తాబైంది. ఈ నెల 19, 20 తేదీల్లో ఖమ్మంలోని ఉషాహరి కన్వెన్షన్(అమరజీవి అమర్‌నాథ్ ప్రాంగణం)లో ఈ మహాసభలు జరుగనున్నాయి. ఈ మేరకు ఆహ్వాన కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఖమ్మంలోని పలు ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండు సార్లు రాష్ట్ర మహాసభలకు ఆతిధ్యమిచ్చిన ఖమ్మ జిల్లా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత తొలిసారిగా ఆతిధ్యమివ్వబోతోంది. 300 మంది ప్రతినిధులు హాజరయ్యే ఈ మహాసభలకు ఆహ్వాన సంఘం ఘనంగా ఏర్పాట్లు చేసింది.

**ప్రచారం ముమ్మరం**

రాష్ట్ర మహాసభల విజయువంతానికి ఆహ్వాన సంఘం ఘనమైన ఏర్పాట్లతో పాటు ప్రచారం ముమ్మరం చేసింది. నగరంలోని కాల్వొడ్డు, జెడ్పీసెంటర్, ఎన్‌టిఆర్ సర్కిల్, బైపాస్ రోడ్‌లోని పలు ఆర్చిలకు యూనియన్ స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి నగరంలోని పలు ప్రాంతాల్లోనూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మహాసభలకు హాజైరెన అతిథులకు స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం గమనార్హం. ఇప్పటికే యూనియన్ స్టిక్కర్లను ఆవిష్కరించి జర్నలిస్టుల్లోకి తీసుకెళ్లిన విషయం విదితమే.

**మహాసభలను ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి**

19న ప్రారంభమయ్యే మహాసభలను రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించనున్నారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు, సామాజిక వేత్త కూరపాటి ప్రదీప్ స్వాగతోపన్యాసం చేయునున్నారు. జిల్లా విశిష్టత, జర్నలిస్టుల సేవలు, యూనియన్ పోరాటాలు తదితర అంశాలను క్రోడీకరిస్తూ వచ్చిన ప్రతినిధులకు, ఆహ్వానితులకు మహాసభల ఉద్దేశాన్ని వివరించనున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మీడియా అకాడమి చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి, వద్దిరాజు రవిచంద్ర, డాక్టర్ పార్ధసారధి రెడ్డి, లోక్‌సభ సభ్యుడు రావుసహాయం రఘురాంరెడ్డి, మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, తానా మాజీ అధ్యక్షులు జయశేఖర్ తాళ్ళూరి, ఐజెయు నాయకులు బల్విందర్ సింగ్ జమ్ము, ఎస్ ఎన్ సిన్హా, దేవులపల్లి అమర్, ఎం ఏ మాజీద్, వై నరేందర్ రెడ్డి, డి సోమసుందర్, కల్లూరి సత్యనారాయణ, అలపాటి సురేశ్ కుమార్, నగునూరి శేఖర్, కె విరాహత్ అలీ తదితర నాయకులు హాజరు కానున్నారు. 20న సాయంత్రంతో మహాసభలు ముగియనున్నాయి. ముగింపు సభకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హాజరు కానున్నారు. మహాసభల్లో పలు అంశాలపై తీర్మానాలను రాష్ట్ర మహాసభల్లో జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలపై తీర్మానాలు చేయనున్నారు. ఇళ్లస్థలాలు, హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత తదితర అంశాలపై తీర్మానాలు చేయనున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి తగిన కార్యాచరణను ఈ మహాసభల్లో రూపొందించనున్నారు.

## నేడు కూసుమంచి మండలంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన..



**ఖమ్మం/ తల్లాడ జూన్ 17 (అక్షరంన్యూస్) ఖమ్మం :** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కూసుమంచి మండలంలో మంగళవారం పర్యటించను న్నారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా మండలంలోని ముత్యాలగూడెం, లోక్యాతండా, గట్టుసింగారం, కూసుమంచి, మల్లాయిగూడెం, నాయకన్ గూడెం గ్రామాలను సందర్శిస్తారని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఇటీవల చనిపోయిన వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని పేర్కొన్నారు. కావున పాలేరు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ప్రసాద్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## చినుకు పడితే చిత్తడే..



(మొదటి పేజీ తరువాయి)

రహ దారిపై నిలిచిన వర్షపు నీరు మురుగు నీటి గుంటలుగా మారి దోమలకు,జంతువులకు నిలయాలై దుర్గం దాన్ని వెద జల్లు తున్నాయి. ప్రస్తుత వర్షా కాలంలో కాలాను గుణ వ్యాధులకు చిరునామాగా మారి ప్రజారోగ్య భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది.వర్షపు నీరు రోడ్డుపై నిలువ కుండా కాలువలోకి వెళ్లే విధంగా జిల్లా పాలనాధికారి,జిల్లా,మండల,గ్రామ పంచా యతీ రాజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఒలింపిక్ డే రన్‌లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటాలి

(మొదటి పేజీ తరువాయి)

మన దేశం తరుపు పాల్గనటం గొప్ప అనుభూతిని ఇస్తుందని, ఈ ఒలింపిక్ డే రన్ లో రన్ చేయటం ద్వారా ప్రతి క్రిడాకారుడు ,విద్యార్థి ఒలింపిక్స్ క్రీడల వైపు చిన్న తనము నుండి స్ఫూర్తి పొంది మంచి క్రిడాకారులు గా మారతారని ఆశించారు. కావున జిల్లా లొని ప్రతి ఒక్కరు ఈ ఒలింపిక్ డే రన్ లో ఫల్గుని ఒలింపిక్ క్రీడా స్ఫూర్తి ని చాటాలని కొరారు .ఈ సందర్బముగా బద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ మాట్లడుతూ ఒలింపిక్ డే రన్ 20 వ తేదీ దమ్మపేటలో ప్రారంభమయి 21 వ తేదీ భద్రచలం మరియు మణుగురు మీదిగా 22 వ తేదీ ఇల్లందు, 23 వ తేదీ కొత్తగుడెం లో ముగుస్తుందని తెలిపారు .ఈ కార్యక్రము లో జిల్లా ఇండియన్ స్టయిల్ రెస్లింగ్ అసోసియేషన్ సెక్రటరి బరెగల్ భూపేష్ ,జిల్లా బేస్ బల్ అధ్యక్షులు జూన్సన్ సుధాకర ,సెక్రటరి ఇల్లుటూరి ప్రవీణ్ , జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జాయంట్ సెక్రటరి పి .నాగేందర్ ,పి ఈ టి లు అక్బర్ ,ఇందు పల్గున్నారు .

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన తొమ్మిదవార్డ్‌కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 17 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల పట్టణంలోని సర్దాపూర్ తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ బక్రీద్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ అలీ, ఆది పిల్లి నారాయణ గౌడ్, ఆడెపు చక్రపాణి, తమ్మటీ జీవన్, ఎర్రవెల్లి శ్రీనివాసరావు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా వెలుముల స్వరూప నియామకం



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 17 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి నియమితులైనారు. స్వరూప సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా గతంలో మున్సిపల్ కౌన్సిలర్ గా పనిచేశారు. వెలుముల స్వరూప సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 17(అక్షరం న్యూస్):**(హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు సోమవారం భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలను జరుపుకున్నారు. కొత్తపల్లి గ్రామంలో జామా మసీదు వద్ద మౌళిల్ సాబ్ ఎండి షాదిక్ పాషా బక్రీద్ గొప్పతనాన్ని గూర్చి వివరించారు.త్యాగానికి, భక్తికి మారుపేరు బక్రీద్ అని ఈ సందర్భంగా అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు చింతించకుండా, దేవునిపై విశ్వాసాన్ని కలిగి ఉండాలని, సన్మార్గంలో జీవనాన్ని సాగించే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ మానవాళికి ఇస్తున్నదని తెలిపారు. తమకు కలిగిన దాంట్లో నుంచి ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ పండుగ మనకు కలిగిస్తుందని మతపెద్దలు అన్నారు. ఈ వేడుకలలో ముస్లిం మత పెద్దలు ప్రజలు, ఎండి రషీద్ పట్టు పరిశ్రమ అధికారి కరీంనగర్, ఎండి కాజామియా మోదం సాబ్, ఎండి యాకూబ్ , ఎండి యాకూబ్, ఎండి యాకుబ్, ఎండి అహ్మద్ పాషా, ఎండి రహీం, ఆదిల్, అజీజ్, అప్సర్, అజారుద్దీన్, నిజాముద్దీన్, పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు..






**- సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్ రెడ్డి**

**ఖమ్మం/ తల్లాడ జూన్ 17 (అక్షరంన్యూస్)తల్లాడ :** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తును పునికి పుచ్చుకోవచ్చని సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్ రెడ్డి అన్నారు,కారుణ్య సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం కారుణ్య సర్వీస్ సొసైటీ కార్యాలయం లో మండల పరిధిలోని అన్నారుగూడెం, గోపాలపేట, జగన్నాధపురం, మంగాపురం, నూతనకల్లు, నారాయణపురం గ్రామాలకు చెందిన 320 మంది పేద విద్యార్థిని విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, పలకల ను పంపిణీచేశారు, ఈ కార్యక్రమంలో కారుణ్య సర్వీస్ సొసైటీ అధ్యక్షురాలు గౌడుగునూరి జాన్సీ, కార్యదర్శి గౌడుగునూరి బాలరెడ్డి, తాళ్లపల్లి కృష్ణ, దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక అధ్యక్షుడు గుమ్మా నరేష్, వేమిరెడ్డి చలపతి రెడ్డి, గౌడుగునూరి తిరుపతమ్మ, కృష్ణమ్మ, నరసింహారావు, డి అంకమరాజు, దార సంతోష్, తిగుళ్ల నరసింహారావు,తదితరులు పాల్గున్నారు.

# బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి





**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం/తల్లాడ జూన్ 17 (అక్షరంన్యూస్):** బక్రీద్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థనలు దృష్టిలో ఉంచుకొని ఆదివారం నగరంలోని ఈద్గా ఇతర ప్రాంతాల్లోని గోళ్లగూడెం ఈద్గా ప్రాంతాన్ని, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రార్థన ప్రాంతాలను పోలీస్ కమిషనర్ సందర్శించారు. ట్రాఫిక్, పార్కింగ్, భద్రతపై నిర్వహకులతో పాటు అధికారులతో చర్చించారు. ప్రత్యేక ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పండుగ సందర్భంగా పార్కింగ్ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. త్యాగాన్ని ప్రతీకగా ఈద్-అల్%-%అదా (బక్రీద్) పండగను ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. ముస్లిం సోదరులు జరుపుకునే రెండవ అతి పెద్ద, ముఖ్యమైన పండుగ అని అన్నారు.మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఖమ్మం జిల్లాలో పండుగ పర్వదినాన శాంతియుత వాతావరణంలో పరస్పరం గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఈద్గాలో ప్రార్థనకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని మున్సిపల్ అధికారులతో కలిసి సౌకర్యాలు కల్పించిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో పోలీస్ కమిషనర్ మాట్లాడారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు,సిఐలు రమేష్ , మోహన్ బాబు,మత పెద్దలు షేక్ అబ్దుల్ రషీద్ ,షరీఫ్ ,ఇస్మాయిల్ సాబ్, అజీజ్ సాబ్,అఫ్జల్ సాబ్, నజీర్ సాబ్,మీరా సాబ్, ఫరీద్ ఖాద్రి ,అబ్దుల్ రహ్మాన్, మౌలానా అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

# వరసిద్ధి వినాయక మందిరం చైర్మెన్‌గా వెంపటి రంగారావు





**ఖమ్మం/ వైరా జూన్ 17 (అక్షరంన్యూస్):** స్థానిక కేవీసీమ్ కాలేజి దగ్గర గణేష్ నగర్ లో వున్న వరసిద్ధి వినాయక మందిరం చైర్మెన్ గా వెంపటి రంగా రావును కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సెక్రటరి గా మాదినేని లక్ష్మణ్ రావు కోశాధికారి గా రంగా సత్యనారాయణ మందిర కమిటీ గౌరవ అధ్యక్షులు గా పుప్పాల అనంత రామయ్య కార్య వర్గ సభ్యులు గా పోలా వేణు రేచర్లపుల్లయ్య తోట నాగేశ్వరావు మోదుగు లక్ష్మయ్య మాడపాటివెంకటి ఎన్నికయ్యారు.కార్యక్రమం లో కట్ల రంగా రావు మాదినేని దుర్గా ప్రసాద్ కట్ల సంతోష్ మిట్టపల్లి రాఘువ రావు రాము నల్లమోతు లక్షినారాయణ రేచర్ల నాగేశ్వరావు తదితరులకార్య వర్గాన్ని ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలి చేశారు.

# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు





**ఓదెల /పెద్దపల్లి జూన్ 17(అక్షరం న్యూస్ ):** ఓదెల మండల పలు గ్రామాలలో కొలనూరు కనగర్తి ఓదెల పొత్కపల్లి గూడెం గ్రామాలలో బక్రీద్ సందర్భంగా ఆయా గ్రామాల జామా మసీదులో అదేవిధంగా ఈద్ గల వద్ద పలువురు నాయకులు ముస్లిం సోదరులతో అలైబలై నిర్వహించి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ప్రతి జమా మసీదు దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసిన ఎస్సై అశోక్ రెడ్డి ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తమకు కలిగిన దాంట్లో ఎంతో కొంత ఇతరులకు పంచడమే దాతృత్వం స్వభావని బక్రీద్ పండుగ ద్వారా మానవజాతి నేర్చుకోవాలన్నారు బక్రీద్ పండుగను నిజమైన స్ఫూర్తితో జరుపుకోవడం వల్ల సమాజంలో శాంతి సమరస్య కరుణ ఐక్యత నెలకొంటాయని ఆకాంక్షించారు మరోసారి మైనార్టీ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు రు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా మహేశుని మల్లేశం

**- 2024-2025 సంవత్సరానికి అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన మహేశుని మల్లేశం**




**చొప్పదండి/ కరీంనగర్, జూన్ 16 (అక్షరం న్యూస్ ):** లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి 2024-25 సంవత్సరం కు గాను నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం రాత్రి లయన్స్ భవన్ చొప్పదండి లో కార్యక్రమం ముఖ్య అతిథి,ఇన్స్టాలేషన్ ఆఫీసర్ గా జిల్లా 320జీ మొదటి ఉప గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాం, ఎంజేఫ్ చేతుల మీదుగా చేసినారు.. క్లబ్ నూతన అధ్యక్షులుగా మహేశుని మల్లేశం, కార్యదర్శి గా మామిడి రాజేష్ పవార్, కోశాధికారి గా తొడుపునూరి సత్యనారాయణ, మొదటి ఉపాధ్యక్షులు గా వల్లాల జగన్, ఎల్సీఐఎఫ్ క్లబ్ కో ఆర్డినేటర్ గా నలుమాచు సుధాకర్, క్లబ్ కమ్యునికేషన్ %డ%మార్కెటింగ్ చైర్మన్ గా సిరిపురం రాజు ,దూస రాము, క్లబ్ సర్వీస్ చైర్మన్ గా కొల్లూరి జితేందర్, క్లబ్ మెంబర్షిప్ చైర్మన్ గా పెద్ది లక్ష్మీ కాంతం, ఎల్సీఐఎఫ్ కో ఆర్డినేటర్ గా తొడుపునూరి లక్ష్మయ్య, ఐ బాల్ సర్వీస్ కో ఆర్డినేటర్ గా చింతల రవి, జాయింట్ సెక్రటరీ గా తాటి పెల్లి శివ కుమార్, క్లబ్ డైరెక్టర్స్ గా మోర భద్రేశం, కొల్లూరి ఆనందం,వల్లాల కృష్ణహరి, తాటికొండ శ్రీనివాస్ ని ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ లో నూతనంగా చేరిన 9 మంది నూతన సభ్యులను రీజియన్ చైర్మన్ తన్నీరు రాజేందర్ ప్రమాణం (ఇండక్షన్) చేయించారు. అనంతరం ముఖ్య అతిథి ఇన్స్టాలేషన్ ఆఫీసర్ మొదటి ఉప గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాం ఎంజేఎఫ్ మాట్లాడుతూ తను ఎక్సెటెన్షన్ చైర్మన్ గా ఉండి 2008 వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన రూరల్ ప్రాంతం అయిన చొప్పదండి లయన్స్ క్లబ్ అత్యుత్తమ సేవా కార్యక్రమాలు నిర్వహించి జిల్లా లోనే అత్యుత్తమ క్లబ్ గా గుర్తింపు పొందింది అని కొనియాడారు.. విశిష్ట అతిథిగా విచ్చేసిన జిల్లా 320జి రెండవ ఉప గవర్నర్ లయన్ మోర భద్రేశం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందిస్తూ మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.దఈ కార్యక్రమం లో డీసీటీ ఇరుకుల్ల ఆనంద్, అడిషనల్ సెక్రటరీ డేగ బాబు,రీజియన్ చైర్మన్ తన్నీరు రాజేందర్, జోన్ చైర్మన్ కామని శ్రీనివాస్,క్లబ్ సభ్యులు గుర్రం విలాస్ రెడ్డి, గొల్లపెల్లి నరేష్, లయన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా ఫారెస్ట్ అధికారులతో డిప్యూటీ సీఎం ప్రత్యేక సమావేశం..

**- మధిర నియోజకవర్గంలో పర్యటక ప్రాంతాలపై ఆరా..**



**ఖమ్మం/తల్లాడ జూన్ 17 (అక్షరంన్యూస్):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలమేరకు మధిర నియోజకవర్గం పరిధిలోని ఎర్రుపాలెం మండలంలోని ఇనిద్రమ్మ చెరువు ప్రాంతాన్ని మరియు జామలాపురం టెంపుల్ ప్రాంతంలో జామలాపురం అర్బన్ పార్క్ మరియు గుబ్బలమంగమ్మ తల్లి పర్యాటక ప్రాంతాలను గురించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి వివరించటం జరిగింది. మధిర నియోజక వర్గంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయటంతోపాటు సమీప గ్రామాలలో ఉపాధిని కల్పించటమే లక్ష్యం గా ప్రణాళికలను వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డి ఎఫ్ ఓ, ఖమ్మం శ్రీమతి మంజుల,ఎఫ్ డిఓ, ఖమ్మం , శ్రీమతి విజయలక్ష్మి, ఎఫ్ ఆర్ ఓ మధిర పాల్గొన్నారు.

## 20న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం..

**- ఎం. మంగమ్మ గార్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి...**



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 17/అక్షరం న్యూస్:** జూన్ 20న గార్ల మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. మంగమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నందువలన సమావేశానికి ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

**- జెడ్పిటిసి బొల్లం అజయ్ మణికంఠ**



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) జూన్ 17:** భక్తికి, త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని రఘునాథపల్లి జెడ్పిటిసి బొల్లం అజయ్ ( మణికంఠ) అన్నారు సోమవారం బక్రీద్ ఈద్ సందర్భంగాముస్లిం సోదరులకులకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను నెరవేరకుండా, దేవుని పై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలన్నారు, అల్లా దీవెనలతోప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలని కోరారు, తమకు కలిగిన దాంట్లో ఇతరులకు పంచి పెట్టడానికి మించిన దాతృత్వం మరొకటి లేదని స్ఫూర్తిని బక్రీద్ పండుగ చాటిచెబుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే: మదన్ మోహన్కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 17/అక్ష రంన్యూస్:ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్ర భుత్వ ఆసుపత్రిని ఎల్లారెడ్డి ఎంఎల్ ఏ మ దన్ మోహన్ సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారుతనిఖీలో భాగంగా ఓపి రి జిస్టర్ ని పరిశీలించి ఆసుపత్రి సిబ్బంది మ రియు ఆస్పత్రి సూపరింటెండెంట్ రవీంద్ర మోహన్ తో రివ్యు నిర్వహించారు. అనం తరం ఆసుపత్రిలోచికిత్స పొందుతున్న రో గులతో వారికి అందుతున్న సౌకర్యాల గు రించి అడిగి తెలుసుకున్నారు. ఈసంద ర్భంగాప్రజలకు నాణ్యమైన చికిత్సను అం దించాలని డాక్టర్లకు ఆసుపత్రి సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో మునిసిప ల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ కు రుమ సాయిబాబా శ్రీనివాస్ రెడ్డి నాగం గో పికృష్ణ వెంకట్రామిరెడ్డి ఉషా గౌడ్ చెన్న ల క్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో ఘనంగా బక్రీద్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 17/అక్షరం న్యూస్:** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంతో పాటు ఆయా మండలా ల గ్రామాలలో ముస్లిం సోదరులు సోమవా రం బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకు న్నారు పట్టణ కేంద్రంలోని ఉస్మానియా మ సీదులో ఉదయం7 గంటలకు ప్రార్థనలు జ రుపుకోగా స్థానిక ఈద్గా వద్ద ఉదయం 9 గంటలకు ప్రార్థనలు నిర్వహించారు రఫి యా సుల్తానా మస్జిద్ లో ఉదయం10 గం టలకు ప్రార్థనలు నిర్వహించారు పట్టణ కేం ద్రంలోని షా అబ్బాస్ షావలి దర్గా వద్ద మై నారిటీ నాయకుడు మాజీ జెడ్పిటిసి షేక్ గ యాజుద్దీన్ తో పాటు ముస్లిం సోదరులను స్థానిక ఎస్సై బొజ్జ మహేష్ బక్రీద్ పండుగ సందర్భంగాశుభాకాంక్షలు తెలిపారు.

